# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..



## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : టి రామకృష్ణ   సంపుటి : 01   సంచిక :102   బుధవారం 30-4-2025


# ఉగ్రవాదం లేకుండా చేస్తాం



## - ప్రధాని మోడీ

**- ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ**

**పహల్గామ్ ఉగ్రవాద దాడికి ధీటైన సమాధానం ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో మరోసారి అధికారులతో ప్రధాని మోడీ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీడీఎస్ అనిల్ చౌహాన్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, త్రివిధ దళాధిపతులు హాజరయ్యారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. భారత్ సైన్యంపై పూర్తి నమ్మకం ఉందని..ఉగ్రవాదం లేకుండా చేస్తామని అన్నారు. ఉగ్రవాదులకు తగిన సమాధానం ఇస్తామన్నారు. సైన్యమే స్థలం, టైమ్ చూసి జవాబిస్తుందని.. ఈ విషయంలో త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ప్రధాని మోడీ తెలిపారు.కాగా, ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఇవాళ కేంద్ర హోంశాఖ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. జమ్మూకశ్మీర్ భద్రతపై 40 నిమిషాల పాటు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. సరిహద్దుల్లో భద్రతా చర్యలపై రేపు కేంద్రం సమీక్షించనుంది.**

పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి నేటికి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు.

తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. %పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్

మిగతా 2లో

# తెలంగాణ ప్రతిష్ట పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు.. రేవంత్ రెడ్డి

- మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హోటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన



**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ -2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై ఇవాళ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, తదితరులు హాజరైన ఈ సమీక్షలో.. మే 10 న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 అందాల పోటీకి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పోటీలు నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో,

మిగతా 2లో

# ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదుల్ని నిర్మూలించాల్సిందే.. పవన్ కల్యాణ్

- దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది.
- హిందువులకు ఉన్నది ఒక్కదేశమే .. అది భారత్
- మధుసూధన్‌కు రూ.50లక్షల పరిహారం



**అమరావతి:** మంగళగిరి – ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ .. షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించే కార్యక్రమం మంగళవారం నాడు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో నిర్వహించారు..

ఈ సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు.

కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో

మిగతా 2లో



## ఆపరేషన్ 'కగార్'ను తక్షణం ఆపాలి : మంత్రి సీతక్క

2లో

## ఆధార్ లాగా భూధార్ కార్డులు వస్తున్నాయి: మంత్రి పొన్నం



2లో



## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**గుంటూరు :** ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పున: నిర్మాణం కోసం మే 2వ తేదీన విచ్చేయుచున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోరారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పర్యటనలో పాల్గొనే ప్రజల పట్ల, అమరావతి ప్రాంతంలో అధికారులు, సిబ్బంది

మిగతా 2లో

## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

- వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ
- ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు

2లో





## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

**- మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ :** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో

# ఉగ్రవాదం లేకుండా చేస్తాం : ప్రధాని మోదీ

సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మన ప్రతీకారం ఎలా ఉండాలి? దాని లక్ష్యాలు ఎలా ఉండాలి? దాని సమయం ఎలా ఉండాలి వంటి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సాయుధ దళాలకు ఇస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధాని మోదీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ పద్ధతి, లక్ష్యం, సమయాన్ని నిర్ణయించే అధికారం సైన్యానికి ఇచ్చారు. సైన్యం సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి బలమైన ప్రతిస్పందన ఇవ్వాలనే భారతదేశం దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. సమావేశంలో, త్రివిధ దళాధిపతులు వారి కార్యాచరణ అంచనాలు, కార్యాచరణ ప్రణాళికలను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం సైన్యానికి ఒక ముందస్తు అనుమతిగా, ప్రతీకారం తీర్చుకునే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబికింది. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్యాచరణలోకి వచ్చింది. భారతదేశ ఆత్మపై దాడి చేసేవారు నాశనం అవుతారని ప్రధాని మోదీ అన్నారు.

దీని తరువాత, దేశం మొత్తం ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్నవారిపై కఠినమైన చర్య కోసం ఎదురు చూస్తోంది. ఇంతలో, మంగళవారం(ఏప్రిల్ 29) సాయంత్రం ప్రధానమంత్రి నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు కూడా పాల్గొన్నారు.

ఉగ్రవాదానికి తగిన సమాధానం ఇవ్వడం మన దృఢ జాతీయ సంకల్పం అని ఈ సమావేశంలో ప్రధానమంత్రి స్పష్టమైన మాటలలో ఆదేశించారు.

భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దీంతో పాటు, మన ప్రతీకార పద్ధతి, దాని లక్ష్యాలు ఏమిటి, దాని సమయం ఏమిటో గురించి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సైనిక దళాలకు ఉందని ఆయన అన్నారు. ఈ ఉగ్రవాద దాడి ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో గుర్తు తెలియని ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది అమాయక పౌరులను, ఎక్కువగా పర్యాటకులను దారుణంగా చంపారు. ఈ దాడి ఇటీవలి సంవత్సరాలలో పౌరులపై జరిగిన అత్యంత క్రూరమైన దాడిగా పరిగణిస్తున్నారు. ఈ సంఘటనలో పాల్గొన్న ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన, అడవి వైపు పారిపోయారు. ఈ సంఘటన తర్వాత, దేశం మొత్తం ప్రభుత్వం తదుపరి చర్యపై దృష్టి సారించింది.

ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత, అంటే ఏప్రిల్ 24న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్‌లోని మధుబని జిల్లాలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఉగ్రవాదులకు, వారిని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి హెచ్చరిక చేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులు, ఈ దాడికి కుట్ర పన్నిన వారికి ఊహించలేని విధంగా పెద్ద శిక్ష పడుతుందని ప్రధాని అన్నారు. ఉగ్రవాద దాడిలో అమాయక పౌరులు మరణించిన క్రూరత్వాన్ని చూసి యావత్ దేశం విచారంలో మునిగిపోయిందని ప్రధానమంత్రి అన్నారు. దేశస్థులు అసంతృప్తిగా ఉన్నారు. ఈ దుఃఖ సమయంలో, దేశం మొత్తం బాధితుడి కుటుంబానికి అండగా నిలుస్తుంది.

ఉగ్రవాద దాడిలో, ఒకరు తన కొడుకును కోల్పోయారు, మరొకరు తన సోదరుడిని కోల్పోయారు, మరొకరు తన జీవిత భాగస్వామిని కోల్పోయారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, మరణం పట్ల మన దుఃఖం ఒకటేబీ మా కోపం కూడా ఒకటే. దేశ శత్రువులు భారతదేశ ఆత్మపై దాడి చేయడానికి ధైర్యం చేశారు.

# ఆపరేషన్ 'కగార్'ను తక్షణం ఆపాలి : మంత్రి సీతక్క

**హైదరాబాద్ :** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్ 'కగార్'ను తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కతో భేటీ అయ్యారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని వారు మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని కోరారు. వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తున్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని, అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు, ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని గుర్తు చేశారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలి తప్ప బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారని, వారికి తాను అండగా ఉంటానని తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పర్యటనలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అమరావతి ప్రాంతంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు,సిబ్బంది తగిన ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా తాగునీటి ఏర్పాటు, మజ్జిగ ప్యాకెట్లు, రవాణా ఏర్పాట్లు, సేద తీర్చుకునేందుకు స్టాల్స్, చలివేంద్రాల ఏర్పాటు వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి సుమారు 90,000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంటుందని అంచనా వేయడం జరిగిందని, వారికి ఎటువంటి లోటు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలానే పర్యటన అనంతరం సభ ముగిశాక ప్రజలు సురక్షితంగా తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేలా ప్రభుత్వం భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రి జనార్దన్ రెడ్డి తో పాటు గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు.

జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు.

జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి:మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో మంత్రుల భోజనం**

వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిధ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి.. ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..

సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**తయారీ ఇలా..** నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

**రోగ నిరోధక శక్తికి..** తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్నవారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..** తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# తెలంగాణ ప్రతిష్ఠ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు.. రేవంత్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదుల్ని నిర్మూలించాల్సిందే.. పవన్ కల్యాణ్

ఉండి పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతి మంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని తేల్చి చెప్పారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

ఉగ్రదాడిలో చనిపోయిన కావలికి చెందిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఆధార్ లాగా భూధార్ కార్డులు వస్తున్నాయి : మంత్రి పొన్నం

రాష్ట్రంలో ఆధార్ కార్డుల లాగా భూధార్ కార్డులు వస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది భూ సమస్యలు వచ్చాయని, ఇచ్చిన హామీ మేరకు నూతన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా మంత్రి ఆసక్తికర ట్వీట్ చేశారు. భూ భారతి పై అన్ని మండలాల్లో అధికారులచే అవగాహన కల్పిస్తున్నామన్నారు. భూమి అంటేనే ఆత్మగౌరవం అని అలాంటి భూమి పై పంచాయతీలు హత్యల వరకు దారితీస్తున్నాయని అన్నారు. భూ వివాదాల్లో గతంలో ఎంఆర్‌ఓను కూడా తగలబెట్టిన ఘటనలు చూశామన్నారు. ధరణి ద్వారా దశాబ్దాల క్రితం భూమి అమ్మిన కూడా తిరిగి అమ్మిన వ్యక్తి పేరు మీదనే భూ హక్కులు వచ్చాయన్నారు. దీని ద్వారా లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో భూమి అమ్మినప్పుడు ఆ గ్రామ పెద్ద మనుషులు చెప్తే అయిపోతుందని, తర్వాత తెల్ల కాగితాల మీద రాసుకోవడం రిజిస్ట్రేషన్ లు వచ్చాయన్నారు. ఇప్పుడు భూమి ఒకరిపై ఉంటే రిజిస్టేషన్లు మరొకరి పై ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములు కాపాడండి ఆది ప్రజల ఆస్తి అని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ప్రభుత్వ ఆస్తి ప్రజా అవసరాలకు విద్యా, వ్యవసాయ గ్రామ అవసరాల కోసం ఉపయోగించుకోవాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్రంలో కొత్త ఆర్‌ఓఆర్ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సుకి హాజరు కావడం జరిగిందని తెలిపారు.

# యాప్‌లో ప్రకటన ఇచ్చి.. ఆన్‌లైన్‌లో మోసపోయి..!

**- ఇల్లు అద్దెకివ్వాలనుకుని అడ్డంగా బుక్కైంది**

**- రూ.1.5లక్షలు కోల్పోయిన బాధితురాలు**



**హైదరాబాద్ :** క్వికర్ యాప్‌లో ఇల్లు అద్దెకివ్వబడునంటూ ప్రకటన ఇచ్చారు. యాడ్ చూసి సైబర్ నేరగాడు సంప్రదిస్తే అతని మాటలు నమ్మి రివర్స్ డబ్బులు పంపించి అడ్డంగా బుక్కయ్యారు. తీరా చూస్తే తాను మోసపోయా నని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్‌కు చెందిన గృహిణి (40) తన ఫ్లాట్‌ను అద్దెకివ్వడానికి క్వికర్ యాప్‌లో ఒక ప్రకటన పోస్ట్ చేశారు.

గుర్తు తెలియని ఒక వ్యక్తి ఆమెను ఫోన్‌లో సంప్రదించి తాను ఆర్మీ ఆఫీసర్‌నంటూ పరిచయం చేసుకుని ఇంటి అద్దెకు సంబంధించి తమ అకౌంటెంట్ ఆమెను సంప్రదిస్తారని చెప్పాడు. మోసగాడు తమ అద్దె చెల్లింపు విధానం రివర్సల్ మోడ్‌లో ఉంటుందని చెప్పి అందుకు తగినట్లుగా బాధితురాలు ముందుగా రూ.5లు పంపిస్తే తిరిగి వాటిని పంపి సక్సెస్ అయినట్లుగా చెప్పారు.

అదే పద్ధతిని అనుసరించి మోసగాడు బాధితురాలిని ముందస్తు మొత్తాన్ని చెల్లించమని అడిగితే అకౌంట్ నుంచి డెబిట్ అయింది. అయితే ఈ విషయం మోసగాడికి తెలపగా ఆమె నెమ్మదిగా ఆపరేట్ చేస్తున్నందున క్రెడిట్ కావడం లేదని, నెఫ్ట్ ద్వారా పంపుతానంటూ ఆమె అకౌంట్ డిటైల్స్ తీసుకున్నాడు. ఆ ఖాతాలో డబ్బులు లేవని, అందులో డబ్బులు జమచేయాలని కోరగా ఆమె లోన్ తీసుకుని డబ్బులు వేసింది. ఆ తర్వాత మోసగాడు ఆమె ఎన్నిసార్లు కాల్ చేసినా స్పందించలేదని, ఈ వ్యవహారంలో రూ.1,30,980లు కోల్పోయినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహేంద్రజాలం చూడాల్సిందే!







తూర్పుకనుమల్లో అందాలు నెలకొన్న కొండలు మహేంద్రగిరులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పర్వత శ్రేణులపై ప్రకృతి ఎప్పుడూ పరవశిస్తూ ఉంటుంది. చెట్లు, చేమలతో పచ్చలపేరులా మెరిసిపోతున్న మహేంద్రగిరుల్లో.. అక్కడక్కడా వజ్రాలు పొదిగినట్టుగా అపురూప ఆలయాలు దర్శనమిస్తాయి. ముత్యాలు కుమ్మరించినట్టుగా నీటి చెలమలు కనిపిస్తాయి. ఈ గిరులకు ఏడాదంతా పర్యాటకుల తాకిడి ఉంటుంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు తరలి వస్తారు. ఇక్కడి పాండవుల ఆలయాలను సందర్శిస్తారు. ఆ చుట్టుపక్కల వాళ్లు ప్రతిష్ఠించిన మహాలింగాలను భక్తితో పూజిస్తారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సింగుపురం సమీపంలో ఉంటాయి మహేంద్రగిరులు. సముద్ర మట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్నాయివి. అరుదైన వృక్షసంపద వీటి సొంతం. వనవాసకాలంలో పాండవులు మహేంద్రగిరులపై కొంతకాలం గడిపారని చెబుతారు. ఆ సమయంలో ఒక్కొక్కరూ ఒక్కో మందిరాన్ని నిర్మించుకొన్నారని స్థానిక కథనం. అందుకు తగ్గట్టుగా ఇప్పుడు అక్కడ పాండవుల పేరిట ఆలయాలు కనిపిస్తాయి. ధర్మరాజు, కుంతీదేవి ఆలయాలు ఒక ప్రదేశంలో ఉండగా.. భీమసేనుడి ఆలయం ఎత్తయిన శిఖరంపై కనిపిస్తుంది. అక్కడికి

కొంత దూరంలో అర్జునుడు, నకుల, సహాదేవుల ఆలయాలు ఉన్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో పాండవులు ప్రతిష్ఠించారని భావించే లింగాలు కనిపిస్తాయి. కాలప్రవాహంలో ఆలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా.. వాటి ప్రాశస్త్యం మాత్రం తగ్గలేదు. ఏటా శివరాత్రి సందర్భంగా మహేంద్రగిరులపై జరిగే ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పిల్లలు, పెద్దలు వ్యయప్రయాసలకోర్చి సాహసయాత్రకు పూనుకుంటారు. శివరాత్రికి ఒకరోజు ముందుగానే భక్తులంతా గిరులపైకి చేరుకుంటారు. పూజాసామగ్రి, మంచినీళ్లు, ఆహారం, పళ్లు అన్నీ వెంట తెచ్చుకుంటారు. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉంటారు. భజనలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మర్నాడు భోజనాలు చేసుకొని తిరుగు ప్రయాణం అవుతారు. శివరాత్రి సందర్భంగా జనంతో కిటకిటలాడే మహేంద్రగిరులు ఆ తర్వాత బోసిపోతాయి. సాహస యాత్రికులు మాత్రం తరచూ ఇక్కడికి వస్తుంటారు. ఇలా వెళ్లాలి.. మహేంద్రగిరుల యాత్రకు సాహసంతో పాటు ఓపిక కూడా

ఉండాలి. ముందుగా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం నుంచి బస్సుల్లో మందస మండలం సింగుపురం చేరుకోవాలి.

మహేంద్రగిరులకు సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ పలాస. ఇక్కడి నుంచి మందస మీదుగా సింగుపురం చేరుకోవచ్చు. బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. సింగుపురం నుంచి వాహనాల్లో.. చొంపాపురం మీదుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామమైన రాజబసకు వెళ్లాలి. ఆపై కాలినడక మొదలవుతుంది. దాదాపు 28 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది.



# మమ్మీలను చూసొచ్చాం..!



గీజా పిరమిడ్‌లో...

గ్రేట్ పిరమిడ్‌కు రెండు ద్వారాలు ఉన్నాయి. ఒకటి ఫారో చక్రవర్తి కోసమైతే, రెండోది ప్రజలకోసమట. సందర్శకులను ఒక ద్వారం నుంచే అనుమతిస్తున్నారు. లోపలకు వెళ్లి కింగ్స్ ఛాంబర్‌ను చూశాం. దీంట్లోనే కూఫూ తనకోసం నిర్మించుకున్న సమాధి ఉంది. ప్రస్తుతం నాలుగు పిరమిడ్లను మాత్రమే సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఒక్కో పిరమిడ్ వెనక మూడు చిన్న పిరమిడ్లను రాణులకోసం నిర్మించారు. అవి చూశాక దగ్గర్లోనే ఉన్న వ్యాలీ ఆఫ్ నైలులోని స్ఫింక్స్ చూడ్డానికి వెళ్లాం. మనిషి మొహం, సింహం శరీరం గల పౌరాణిక రూపమే స్ఫింక్స్. ఒక సున్నపురాతి కొండనే ఆ విధంగా మలిచారట. ఆ ముఖం ఫారో కాఫ్రాది అని చెబుతారు. దీన్ని క్రీ.పూ. 2613-2494లో నిర్మించినట్లు తెలుస్తోంది.

తరవాత మజిలీ ఈజిప్టు మ్యూజియం... అందులో 1,20,000కి పైగా పురాతన వస్తువులూ 12 మమ్మీలూ ఉన్నాయి. దీన్ని 1902లో నిర్మించారట. 2011లో ఈజిప్టులో జరిగిన తిరుగుబాటులో కొన్ని విగ్రహాలనూ రెండు మమ్మీలనూ ఆందోళనకారులు ధ్వంసం చేశారట. ఇందులో ప్రధానంగా చూడదగ్గది టూటన్‌కామెన్ మమ్మీని ఉంచిన బంగారు శవపేటిక. ఇది ప్రపంచంలోకెల్లా ఖరీదైన శవపేటికగా పేరొందింది. అప్పట్లో ఆయన ముఖానికి 14 కిలోల బంగారు తొడుగు తొడిగారు. ఆయనకోసం చేయించిన బంగారు మంచం, కుర్చీ, నగలు కూడా అక్కడ ఉన్నాయి. తరవాతిరోజు కైరోలోని ఒక మార్కెట్‌ని సందర్శించాం. ఈజిప్షియన్లలో అత్యధికులు ముస్లింలే. ముఖ్య భాష అరబ్బీ. కైరోలో చాలావరకూ ఇండ్లకు ప్లాస్టరింగ్ చేయడం తక్కువ. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. దాంతో ముందు మాత్రమే చేస్తారట.

**ఆస్వాన్ నగరంలో...**

మర్నాడు ఆస్వాన్ సిటీకి బయలుదేరాం. ఆస్వాన్‌లో ఆనకట్టను 'హై డ్యామ్' అని పిలుస్తారు. ఈ నిర్మాణంవల్ల లోతట్టు ప్రాంతం ముంపునకు గురైంది. అందులో ఆస్వాన్ ఆలయం, ఫిలై ఆలయం, అబుసింబల్ ముఖ్యమైనవి. అయితే యునెస్కో సహకారంతో వాటిని ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ చుట్టుపక్కల న్యూబియన్ అనే పురాతన తెగ ఉన్న గ్రామం కూడా ముంపునకు గురయింది. వారి భాష న్యూబియన్. దీనికి లిపి లేదు. వారికి తప్ప ఎంత ప్రయత్నించినా వేరే ఎవరూ ఆ భాష నేర్చుకోలేరని తెలిపాడు గైడ్. వాళ్లను అత్యంత ప్రాచీన ఈజిప్షియన్లుగా చెప్పవచ్చు. మరబోటులో వెళ్లి ఫిలై ఆలయాన్ని సందర్శించాం. ఇందులోని దేవత పేరు ఐసిస్. ప్రాచీన ఈజిప్షియన్లు నిర్మించిన చిట్టచివరి ఆలయం ఇదేనట. దీన్ని వాళ్లు దేవతలుగా ఆరాధించే ఓజిరిస్, ఐసిస్‌లు పుట్టిన ప్రదేశంగా విశ్వసిస్తారు. కాలక్రమంలో క్రిస్టియన్లు దీన్ని చర్చిగానూ ఉపయోగించారు. పురాతన ఈజిప్షియన్లు తాము ఆరాధించే దేవతలని మానవరూపంలో కాకుండా జంతురూపంలోనే ఎక్కువగా పూజించేవారు. అందుకే



ఆలయగోడలమీద ఎద్దు, గద్ద, నక్క, మొసలి రూపంలో మలిచిన విగ్రహాలన్నీ ఆ కోవకే చెందుతాయి. నైలునదిలో ఆస్వాన్ నుంచి లక్సర్‌కు పడవలో బయలుదేరాం. దారిలో పిరమిడ్లకోసం తవ్విన గ్రానైట్ క్వారీనీ, అసంపూర్తిగా వదిలేసిన ఓబిలిస్క్‌నీ చూశాం. ప్రాచీన ఈజిప్షియన్లు ఒంటిరాయి స్తంభాలను నిర్మించి వాటిమీద రాజుల గురించి చెక్కించేవారు. నైలునది దక్షిణం నుంచి ఉత్తరానికి 6,853 కిలోమీటర్లు ప్రవహించి, రెండు పాయలుగా చీలి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్టు మొత్తం నైలునది మీదే ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. అందుకే అక్కడివాళ్లంతా 'నో నైల్, నో ఈజిప్ట్' అంటుంటారు. ఎక్కడో చిన్న చిన్న పాయలుగా మొదలైన నైలు నది ఈజిప్టుకే వరప్రదాయని అని చెప్పవచ్చు. పడవలో సాయంత్రం ఆరు గంటలకు కొమాంబు ఆలయానికి చేరుకున్నాం. ఈ ఆలయాన్ని మొసళ్ల దేవతకోసం నిర్మించారు. 22 మొసళ్లనూ గుడ్లనూ మమ్మీలుగా చేసి ప్రదర్శిస్తున్నారు. మర్నాడు ఉదయం నాలుగు గంటలకు అబుసింబల్ దర్శించడానికి బయలుదేరాం. 300 కి.మీ. దూరం సహారా ఎడారిలోనే ప్రయాణం. దారిలో ఒక్క ఊరు కూడా కనబడదు. గొప్ప ఫారో చక్రవర్తిగా పేరొందిన రామ్‌సీస్ ఖీఖీ నిర్మించినదే అబుసింబల్ ఆలయం. ఆనకట్ట కారణంగా ముంపునకు గురవడంతో దీన్ని ఇక్కడకు తరలించారు. ఇది రెండు ఆలయాల సముదాయం. ఒకటి రామ్‌సీస్ కోసమైతే, రెండోది ఆయన భార్య నెఫెర్‌టారికోసం. ఇది ఒకటే రాతితో నిర్మించిన భారీ విగ్రహాల సముదాయం. ఆ అద్భుత శిల్పకళా సంపదను దర్శించి, తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అక్కడినుంచి ఓడలోనే ఎడ్ఫుకి చేరుకున్నాం. ఉదయం ఏడు గంటలకు గుర్రపుబగ్గీలో ఎడ్ఫు ఆలయానికి చేరుకున్నాం. గద్ద ముఖం, మనిషి శరీరంతో గల హోరస్ దేవతకు చెందిన ఆలయం ఇది. ఇక్కడి ఆలయాలన్నీ ముందు భాగం వెడల్పుగానూ ఎత్తుగానూ లోపలికి వెళ్లే కొద్దీ వెడల్పూ ఎత్తూ తగ్గుతూ ఉంటాయి. ఇక్కడ ఉన్న భారీ కుడ్యాలనూ స్తంభాలను చూస్తే ఔరా అనిపించక మానదు. గోడలమీద అప్పట్లోనే ఆపరేషన్లకు అవసరమైన వస్తు సామగ్రినీ కాన్పు సమయంలో తల్లిని కూర్చోబెట్టిన దృశ్యాలనూ చెక్కడం చూసి ఆశ్చర్యపోయాం. చివరి రోజు లక్సర్ పట్టణాన్ని సందర్శించాం. ఇది ఫారోల రాజధాని నగరం. ఇక్కడ ముఖ్యంగా చూడదగ్గవి నాలుగు. మార్చురీ టెంపుల్ ఆఫ్ హాట్సెప్సుట్, కార్నక్ టెంపుల్, వ్యాలీ ఆఫ్ కింగ్స్, లక్సర్ ఆలయాలు. హాట్సెప్సుట్ టెంపుల్ ఓ సూర్యదేవాలయం. ఈ ప్రదేశంలో దొరికిన శిథిలాలతో దీన్ని పునర్నిర్మించారు. ఇందులోని వర్ణచిత్రాలను చూసి ఆశ్చర్యపోవాల్సిందే. వేల సంవత్సరాలు గడిచినా ఎండకు ఎండినా రంగులు మాత్రం వెలసిపోలేదు. అక్కడి నుంచి వ్యాలీ ఆఫ్ కింగ్స్‌కు బయలుదేరాం.




**సమాధుల్లో మమ్మీలతో..!**

ఈజిప్టుని పాలించిన ఫారో చక్రవర్తులు మరణానంతర జీవితం ఉంటుందని విశ్వసించేవారు. అందుకోసమే భారీ యెత్తున పిరమిడ్లు నిర్మించుకున్నారు. క్రీ.పూ. 1069 నాటికి క్రమంగా వాటిమీద ఇష్టం తగ్గి, సమాధులు నిర్మించుకోవడం ప్రారంభించారు. పిరమిడ్‌లలో ఉంచిన మమ్మీలనూ సంపదలనూ దుండగులు కొల్లగొడుతుండటం కూడా ఒక కారణం కావచ్చు. దాంతో తమ సమాధులను భద్రంగా ఉండేందుకు ఈ వ్యాలీ ఆఫ్ కింగ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ భూభాగమే సహజసిద్ధంగా ఏర్పడిన పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. దాంతో తరవాతి కాలానికి చెందిన ఫారోలు తాము జీవించి ఉండగానే తమ అభిరుచికి అనుగుణంగా తమ సమాధులని ఇక్కడ తీర్చిదిద్దుకున్నారు. అలాంటివాటిల్లో టూటన్‌కామెన్ సమాధి ఒకటి. కైరో మ్యూజియంలోని మమ్మీలన్నీ ఇక్కడ బయటపడినవే. ప్రస్తుతం ఈ వ్యాలీలో కేవలం మూడింటిలోకే ప్రవేశం ఉంది. భూమిలోపలి పొరల్లో గుహలుగా తొలిచి మరీ వీటిని నిర్మించారు. అద్భుత కుడ్యచిత్రాలతో కూడిన టూటన్‌కామెన్ సమాధిలో అతని మమ్మీని సందర్శించాం. ఆ సమాధిలో అనేక వస్తువులతోబాటు బంగారు తొడుగూ టూటన్‌కామెన్ మమ్మీ బయటపడ్డాయట. మమ్మీనీ, చెక్క శవపేటికనీ ఇక్కడ సందర్శనకు ఉంచి మిగిలిన సంపదను కైరో మ్యూజియంకు తరలించారు. చివరగా లక్సర్ ఆలయానికి వెళ్లాం. ఇది 66 ఎకరాల్లో నిర్మించిన 132 భారీ స్తంభాల సముదాయం. ఇక్కడ రహదారికి ఇరువైపులా మానవశరీరం పొట్టేలు ముఖం కలిగిన విగ్రహాలున్నాయి. పిరమిడ్లతోబాటు ఈజిప్షియన్ల కళాసంపదనీ చూశామన్న తృప్తితో వెనుదిరిగాం.

**వానాకాలం విహారం మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. ప్రయాణంలో కొన్ని చికాకులు ఉన్నా.. చల్లటి వాతావరణం, పచ్చదనంతో పులకించే పుడమి, జలకళ సంతరించుకున్న నదీనదాలు ఇవన్నీ మాన్‌సూన్ పర్యాటకానికి కిక్ ఇచ్చేవే. వానకాలం ప్రయాణాల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే సాధారణ సమస్యల నుంచి సులభంగా బయటపడొచ్చు.**



# వానల్లో వెళ్తున్నారా..

వర్షాకాలం దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే రెప్పలెంట్ దగ్గరుంచుకోవాలి. రెప్పలెంట్ బాండ్స్ కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగడం మంచిది కాదు. మినరల్ వాటర్ తాగండి. అవకాశం ఉంటే నీటిని కాచి వడగట్టండి. రెయిన్ కోట్, గొడుగు వెంట తీసుకెళ్లండి. వర్షాకాలం విహారంలో ఎక్కువగా ఆకర్షించేవి చిరుతిళ్లు. చిరుజల్లుల వేళ.. వేడివేడిగా ఏది కనిపించినా తినకుండా ఉండలేం. శుభ్రత పాటించని ఫుడ్‌కోర్టుల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిరుతిళ్లు తింటే.. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. వర్షపాతం వివరాలు, పర్యటించదలచిన ప్రాంతంలో పరిస్థితులు వీటి గురించి అంతర్జాలంలో సమాచారం సేకరించి అందుకు తగ్గట్టుగా ప్రయాణ ప్రణాళిక మార్చుకోవాలి.



# ఐస్‌కేఫ్.. కెవ్వుకేక!

ప్రకృతిలో చాలా అందాలున్నాయి. అద్భుతాలున్నాయి. కొన్నింటిని మనిషి సృష్టిస్తే కొన్నింటిని మాత్రం ప్రకృతి ఇచ్చింది. అలా ప్రకృతి ఇచ్చినవి ఎప్పటికీ అద్భుతంగానే ఉంటాయి. భారతదేశంలో ఉన్న ఏకైక ఐస్‌కేఫ్ ఇది. అయితే ప్రకృతిసిద్ధంగా లడఖ్‌లో ఉద్భవించింది. సముద్రమట్టానికి 14వేల అడుగుల ఎత్తులో ఉన్నది. మనాలి -లే హైవే ఈ కేఫ్ కనిపిస్తుంది. దీన్ని మానవులు సృష్టించలేదు. సహజ ప్రకృతి ప్రక్రియ ద్వారా వెలువడింది. ఈ ఐస్‌కేఫ్ బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. ఇది లే నుంచి 75 కిలోమీటర్ల దూరం ఉన్నది. లడఖ్‌కు వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు ఈ ఐస్‌కేఫ్‌ను ప్రారంభించారు. గుహ మాదిరిగా ఉన్న దీనిలో హాట్‌డ్రింక్స్, నూడుల్స్‌వంటి ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారు.



# కొత్త ప్రదేశానికి వెళ్తే ఎక్కడ తినాలో?

ఓ పట్టాన అర్థం కాదు. మంచి హోటల్ ఎక్కడుందో తెలియదు. ఇలాంటి సమయాల్లో చాలామంది ఆన్‌లైన్ రివ్యూలపై ఆధారపడుతుంటారు. ఈ రేటింగ్స్ ఎక్కువగా పర్యాటకులే ఇస్తుంటారు. సదరు రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు వాళ్లకు ఎదురైన అనుభవాన్ని బట్టి రివ్యూలు రాసేస్తుంటారు. అందుకే వాటిని గుడ్డిగా నమ్మెయొద్దు. ఒక ప్రాంతంలో ఉన్న రెస్టారెంట్లు, ఆహార విషయాలు స్థానికులకు తెలిసినంతగా.. చుట్టపు చూపుగా వచ్చిన పర్యాటకులకు అంతగా తెలియకపోవచ్చు. అందుకే ఆన్‌లైన్ రివ్యూలు కాకుండా.. స్థానికుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్కడ తినాలో నిర్ణయించుకోవాలి. స్థానిక రుచుల గురించి ఆరా తీయాలి.. ఆరగించాలి. మరో విషయం ప్రయాణాల్లో చాలామంది స్ట్రీట్ ఫుడ్ జోలికి వెళ్లరు. అన్ని సమయాల్లోనూ ఇది సరికాదు. బడ్జెట్‌లో వేడివేడి రుచులు కావాలన్నా.. ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన రుచులు ఆస్వాదించాలన్నా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్‌కు వెళ్లాలి. అక్కడ రుచికరమైన ఆహారం దొరుకుతుందో లేదో తెలుసుకోవడం కూడా సులభమే! సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్స్‌కు స్థానికులే ఎక్కువగా వెళ్తుంటారు. ఎక్కడ రద్దీగా ఉంటుందో.. అక్కడికి వెళ్లి ఓ పట్టు పట్టేయడమే. రుచి బాగుంటేనే కదా రద్దీ ఎక్కువగా ఉండేది!

## ఎడిటోరియల్

# 'ఉపాధి'కి ఉరి

%గ్రామాల్లో పేదలకు ఏడాదిలో కనీసం వంద రోజులు పని కల్పించే ఉద్దేశంతో యుపిఎ-1 హయాంలో తీసుకొచ్చింది. మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం (ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ-నరెగా). అటువంటి బృహత్తర చట్టం అమలులో లెక్కకు మించిన లోపాలను ఎత్తిచూపింది పార్లమెంటరీ స్థాయి సంఘం. చట్టం హామీ ఇచ్చిన ప్రయోజనాలు కార్మికులకు దక్కడం లేదని గుర్తించింది. నరెగాపై సమగ్ర సమీక్ష కోసం జాతీయ స్థాయిలో స్వతంత్రతతో కూడిన పారదర్శక సర్వే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కార్మికుల సంతృప్తి, వేతనాల్లో జాప్యం, భాగస్వామ్యం పోకడలు, ఆర్థిక అవకతవకల దృష్టి కోణంలో సర్వే చేయాలని సూచించింది. చట్టం అమల్లో ఎదురవుతున్న సవాళ్లనూ పరిశీలించాలంది. కార్మికుల పనిదినాలు వంద నుంచి 150 రోజులకు, దినసరి వేతనం 400 రూపాయలకు పెంచాలని తెలిపింది. కాంగ్రెస్ ఎంపి సప్తగిరి శంకర్ ఉల్కా నేతృత్వంలో గ్రామీణాభివృద్ధిపై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మోడీ పదేళ్ల జమానాలో ఉపాధి హామీపై మచ్చుకు పరిశీలించి ఇచ్చిన రిపోర్టు ఇది. నరెగాను మోడీ ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిలో నిర్వీర్యం చేస్తోందని నివేదికతో స్పష్టమైంది. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే బిజెపి కుయుక్తులపై ఇంతకాలం వెల్లడవుతున్న ఆందోళనలను ఆ రిపోర్టు నిర్ధారించింది.ఆది నుంచీ నరెగాపై మోడీ ప్రభుత్వానిది మొసలి కన్నీరేనని దాని చేష్టలే తెలుపుతాయి. బడ్జెట్ కేటాయింపుల నుంచి అమలు వరకు ప్రతిదీ చట్టాన్ని దెబ్బతీసేదిగానే ఉన్నాయి. బడ్జెట్ ప్రతిపాదనలనే తీసుకుంటే దశాబ్ద కాలంలో ఏనాడూ డిమాండ్‌కనుగుణంగా లేవు. ఏవో కొన్ని నిధులను చూపించడం, వాటితోనే కాలక్షేపం చేయడం, చివరాఖరులో ఎంతో కొంత విదిలించడం పరిపాటిగా మారింది. కరోనా సమయంలో మాత్రమే ఖర్చు రూ.లక్ష కోట్లు దాటింది. పట్టణాలకు వలసలు వెళ్లిన లక్షలాది కార్మికులు తమ ఊళ్లకు వెనక్కి వచ్చిన సందర్భంలోని ఆ ఖర్చు సైతం నాటి డిమాండ్‌తో పోల్చితే చాలా చాలా తక్కువ. అదేంటంటే, బడ్జెట్‌లో నిధులు చూపించాల్సిన అవసరం లేదని, డిమాండ్ పెరిగితే ఆటోమేటిగ్గా నిధులు పెంచుతామన్న మోడీ సర్కారు మాట ఒట్టి బూటకం. సకాలంలో నిధులివ్వని కారణంగా పనులు నిలిచిపోయిన ఉదంతాలెన్నో. రాష్ట్రాలకు నిధుల విడుదలలో కేంద్రం తీవ్ర జాప్యం చేస్తోందని పార్లమెంట్ సాక్షిగా నిరూపణ అయింది. 2025 మార్చి చివరినాటికి కేంద్రం రాష్ట్రాలకు అక్షరాలా 26 వేల కోట్ల రూపాయలు బకాయి పడింది. వాటిలో కూలీల వేతనాలు రూ.15 వేల కోట్లు. 2024-25లో ఉపాధి హామీకి ప్రతిపాదించింది రూ.86 వేల కోట్లు కాగా అంత పెద్ద మొత్తంలో నెలల పర్యంతం నిధులివ్వకుండా జాప్యం చేసి పేదలను ఉద్ధరిస్తామనడం వంచన కాదా?ఉపాధి హామీ ప్రధాన లక్ష్యం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పన. ఆ లక్ష్యాన్ని మోడీ సర్కారు క్రమంగా పక్కదారి పట్టించే ఎన్నో చర్యలు చేపట్టింది. బిజెపి, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాలు వాటిని పుణికిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయానికి అనుసంధానం పాట పాడుతున్నాయి. ఖర్చు లేని ప్రకృతి వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయానికి లింక్ పెడుతున్నాయి. నరెగా పనుల్లో భారీ యంత్రాల వినియోగం చట్ట విరుద్ధం. అపరిమితమైన మెటీరియల్ కాంపొనెంట్ సైతం చట్ట విరుద్ధం. అవన్నీ యధేచ్ఛగా సాగిపోతున్నాయి. పని లేని రోజుల్లో పని కల్పన కోసం గ్రామాల్లో జాబ్ కార్డుల జారీ సక్రమంగా లేదు. జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్న నిబంధన అమలు కావట్లేదు. వేతనాల జాప్యానికి పరిహారం విషయంలోనూ తప్పించుకొనే ఉదంతాలే ఎక్కువ. ఇటీవలి కాలంలో లక్షలాది జాబ్‌కార్డులు రద్దు చేస్తున్నారు. ఆర్థిక అవకతవకలు సరేసరి. ఈ చర్యలన్నీ ఉపాధి హామీ లక్ష్యాన్ని పలచన చేసేవి. ఉపాధి లేని కార్మికులకు అన్యాయం చేసేవి. కార్మికుల్లో వందకు వంద రోజులూ పని దొరికే వారిని, దినసరి వేతనం రూ.300 దొరికే వారిని వేళ్లపై లెక్కించొచ్చు. పట్టణాల్లో, గ్రామాల్లో భారీ యంత్రాల విచ్చలవిడి వినియోగం, ఆర్థిక మాంద్యం, వ్యవసాయ సంక్షోభం వలన పనుల కోసం డిమాండ్ పెరుగుతోంది. కరువొస్తే తీవ్రత ఇంకా ఎక్కువ. అందుకే ఏడాదిలో 200 రోజుల పని, దినసరి కూలి 600 కావాలన్న డిమాండ్ బలంగా ముందుకొస్తోంది. అర్బన్‌లోనూ ఉపాధి హామీ కావాలన్న ఆకాంక్ష వెల్లడవుతోంది.

# ఐఐటిల్లో ఉపాధి అవకాశాలు

దేశంలోని 23 ఐఐటిల్లో క్యాంపస్ సెలక్షన్లు తగ్గడంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిల్లోనూ ప్లేస్‌మెంట్లు గణనీయంగా తగ్గాయని ఈ నివేదిక తెలిపింది. 2021-22లో 98.54 శాతం ఉన్న ప్లేస్‌మెంట్లు 2023-24 నాటికి 79.88 శాతానికి తగ్గాయి. ఇందులో దేశ రాజధాని ఢిల్లీ ఐఐటి లో 15 శాతం, ఆర్థిక రాజధాని ముంబయిలో 12.72, మద్రాసులో 12.42, కాన్పూర్‌లో 11.15 శాతం మేర తగ్గిపోవడం తీవ్ర ఆందోళనకరమని నివేదిక అభిప్రాయపడింది. ఈ పరిస్థితి కొత్తగా స్థాపించిన ఐఐటిలకే పరిమితం కాలేదని, 2015కు ముందు నుండి వున్న వాటిల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. పరిస్థితిని వివరించిన స్టాండింగ్ కమిటీ ఇది సాధారణమేనంటూ, ఈ క్షీణతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టాలంటూ సూచనలతో సరిపుచ్చింది. దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యాలయాలుగా వున్న ఐఐటి, ఎన్ఐటి లలో చదువుకున్న వారికే ఉద్యోగాలు రాకపోతే ఇతర ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితులకు కారణాలు ఏమిటి? యువతకు ఉపాధి చూపే పరిష్కారాలు ఏమిటని కేంద్ర పాలకులు ఆలోచించడంలేదు. మరోవైపు ఐటి రంగంలో కొత్త కంపెనీలు రావడంలేదని, వున్నవే మూత పడుతున్నాయని సేవా రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజా నివేదిక ప్రకటించింది. ప్లేస్‌మెంట్లు ఎందుకు లేవు? అంటే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం. అవి ఎందుకు తగ్గాయంటే యూరప్, అమెరికాతోపాటు మన దేశ ఆర్థిక వ్యవస్థల సంక్షోభం కారణం. సంక్షోభం ఎందుకు వచ్చిందంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, దీనికి మూలం అత్యధికమంది ఆధారపడిన వ్యవసాయం దివాళా తీయడం. లక్షల మందికి ఉపాధినిచ్చిన ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించడం, కొత్త పరిశ్రమలను స్థాపించకపోవడం, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించకుండా అదానీ, అంబానీలను పెంచి పోషించడం. వీటి ఫలితంగా కోట్లాది యువత నిరుద్యోగంలో కూరుకుపోతుంటే, అతి కొద్దిమంది అత్యంత సంపన్న బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించకుండా వుండేందుకు మొన్నటి వరకు మహా కుంభమేళా, తాజాగా అమెరికా అధ్యక్షుడు మోడీని పొగిడిన వార్తలతో మీడియా హోరెత్తిస్తున్నది.1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యకు కొత్త క్రేజ్ వచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయితే చాలు, ఐటి రంగంలో ఉద్యోగం, లక్షల వేతనం గ్యారంటీ అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో ఇంజనీరింగ్ కోర్సులో చేరుతున్న విద్యార్థుల్లో అత్యధికమంది కొన్నేళ్ళుగా కంప్యూటర్స్, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో చదవడం పెరిగింది. రెండేళ్ళుగా కంప్యూటర్ సైన్స్‌లో 85 శాతం పైగా సీట్లు భర్తీ అవుతుంటే, మెకానికల్‌లో 40-45 శాతం, సివిల్‌లో 25-30 శాతం సీట్లు కూడా భర్తీ కావడంలేదు. సాంకేతిక రంగంలో పరిశోధనలు గణనీయంగా తగ్గాయి. మన రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో 87 వేల మంది ఇంజనీరింగ్‌లో చేరితే అందులో 58 శాతం మంది కంప్యూటర్ కోర్సులు చదివారు. దానికి కారణం ఐటి రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు, అధిక వేతనాలకు అవకాశాలు వుండడమే. గత రెండు దశాబ్దాలుగా మన దక్షిణాది రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్య అనేది ఒక దర్జాగా మారింది. 2022 నాటికి దేశవ్యాప్తంగా 12,47,667 బీటెక్ సీట్లు వుంటే దక్షిణాది రాష్ట్రాల్లోనే 6,74,697 సీట్లు ఉన్నాయి. ఎంసీఏలో 70,065 సీట్లు వుంటే 30,812, ఎంబిఏ, పిజిడిఎం లాంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కోర్సుల్లో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల్లోనే వున్నాయి. అందులో కూడా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక భాగం వున్నాయి. గత ఐదేళ్ళుగా సంవత్సరానికి సగటున 4 లక్షల మంది




విదేశీ విద్యకు వెలుతుంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 2.8 లక్షల మంది ఉన్నారని ఎఐసిటిఇ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) అధ్యయనంలో తేలింది.టి లో తమ పిల్లల భవిష్యత్ బాగుటుందనే ఆశతో లక్షల రూపాయలు ఖర్చు చేసి తల్లిదండ్రులు, తీవ్ర ఒత్తిళ్ళతో పిల్లలు కష్టపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆభరణంగా పిలవబడిన ఐటి రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారింది. 2004లో ఆరు లక్షల మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందుతుంటే నేడు సుమారు పది లక్షలకు పైగా పెరిగింది. ఈ రంగం నుండి దేశ ఆర్థిక వ్యవస్థకు 1990లో 197 మిలియన్ల ఆదాయం రాగా, 2020 నాటికి 8,000 మిలియన్లకు పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపిలో సేవా రంగం వాటా 55 శాతం వుంటుందని పాలకులు అంచనా వేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఈ రంగం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఐటి అవుట్ సోర్సింగ్‌లో మన దేశం కీలక స్థానంలో వుందని ఇన్నాళ్ళూ గొప్పగా చెప్పుకున్నాం. మొదట్లో ఐటి రంగం కాల్ సెంటర్లకే పరిమితం అయ్యింది. క్రమంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు, ఫైనాన్స్, వినోదం ఇలా అనేక రంగాలకు ఈ సేవలు విస్తరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 6-8 శాతం మాత్రమే ఐటి రంగం వృద్ధి అయ్యే అవకాశం వుందని సేవ రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజాగా అంచనా వేసింది. గత ఐదు సంవత్సరాల్లో కొత్తగా స్థాపించబడిన ఐటి కంపెనీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో ప్రకటించింది.

2020లో 16,338 ఐటి కంపెనీలు వుంటే 2025 నాటికి 2,419 కి అంటే 90 శాతానికి తగ్గడం దేశీయ ఐటి రంగం పట్ల ఆశలతో వున్న కోట్లాది యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. తాజాగా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ఆధారంగా కార్పొరేట్ దగ్గిజాలుగా పిలవబడుతున్న ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీలకు కేంద్రంగా వున్న బెంగళూరులో కొత్త ఐటి కంపెనీలు రావడంలేదు. కర్ణాటకలో 2020లో కొత్త ఐటి కంపెనీలు 2,544 స్థాపించగా, 2025 మార్చి నాటికి 212కు, మహారాష్ట్రలో 2,483 నుండి 375కు, తెలంగాణలో 2,077 నుండి 233 తగ్గాయని మంత్రితత్వశాఖ నివేదిక తెలిపింది. ఇది కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాలేదని, దేశమంతటా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. కొత్త సంస్థలు రాకపోగా వున్నవి మూత పడడం ఈ రంగాన్ని మరింత కలవరపరుస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,300 కంపెనీలు మూతపడ్డాయి. వీటిలో మహారాష్ట్రలో 459, కర్ణాటకలో 440 మూతపడడం ఈ రంగంలో వున్న సంక్షోభానికి పరాకాష్ట. 2023 ఆర్థిక సంవత్సరంలో 2.40 లక్షల మందికి ఐటి రంగం ఉపాధి కల్పించగా, 2024 నాటికి ఇందులో 40 శాతం అంటే లక్ష మందికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. దేశంలోని ఐదు పెద్ద ఐటి కంపెనీల్లో 21,838 మంది ఉద్యోగాలను కోల్పోయినట్లు మంత్రతత్వ శాఖ నివేదిక తెలిపింది. ఐటి ఉద్యోగాలు తగ్గడమంటే దానితో ముడిపడిన ఈ అన్ని రంగాలు కష్టాల్లో వున్నట్లే. అందుకే క్యాంపస్ నియామకాలు తగ్గిపోతున్నాయి. ఎంపికైన వారికి సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వడంలేదు. పనిలో వున్నవారికి వేతనాల పెంపుదల నామమాత్రంగా జరుగుతున్నది. ఇదిలా వుండగా 18 గంటల పనిదినం కావాలని, ఆదివారం శెలవు ఎందుకని ఐటి యాజమాన్యాలు బహిరంగంగానే ప్రకటిస్తున్నాయి. దీంతో ఐటి ఉద్యోగుల్లో ఆందోళన పెరిగింది. ఇటీవల బెంగళూరులో వేలాది టెకీలు రోడ్డు మీదకొచ్చి 'మేము బానిసలం కాదు, మాకు కుటుంబాలు వున్నాయి' అని గర్జించారు.

2025లో ప్రపంచ ఆర్థికాభివృద్ధి రేటు 3.2 శాతానికి మించి వుండదని, అభివృద్ధి చెందిన యూరప్ దేశాలతో పాటు, అమెరికా 1 నుండి 1.78 శాతానికి మించి అభివృద్ధి సాధించలేవని ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు అంచనా వేశాయి. 46 దేశాల అభివృద్ధి మరింత కనిష్టంగా వుంది. 2023లో ప్రపంచవ్యాప్తంగా 13 శాతం మంది యువజనులు అంటే 6 కోట్ల 49 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే సంపదలో కార్మికుల వాటా పెద్ద ఎత్తున తగ్గింది. ప్రపంచ జనాభాలో 300 కోట్ల మంది దారిద్ర్యరేఖ కంటే దిగువన జీవిస్తున్నారు. మన దేశంలో వ్యవసాయం, తయారీ రంగాలు గత రెండు దశాబ్దాలుగా సంక్షోభంలో వున్నాయి. నోట్ల రద్దు, కోవిడ్ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను తీవ్రంగా దెబ్బతీశాయి. పదకొండు సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి దగ్గర ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక ప్రణాళిక లేదు. మతాన్ని, రాజకీయాలను మిళితం చేసి ప్రజల ఐక్యతను చీల్చి అధికారంలో కొనసాగడం, అధికార బలంతో కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెట్టడం వారి విధానంగా వుంది. ఈ విధానాలనే మన రాష్ట్రంలో గతంలో జగన్ మోహన్ రెడ్డి, నేడు చంద్రబాబు కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కూటమి నేతలు పి4 పేరుతో దాతల సహాయంతో పేదరికాన్ని నిర్మూలిస్తామని ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్నత విద్యావంతులైన యువత వాస్తవాలను గుర్తిస్తారు, దేశాభ్యుదయానికి సరైన బాటలు వేస్తారు.

# స్మార్ట్ మీటర్లతో ప్రజలకు భారం

రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించాలంటే వినియోగదారుని అనుమతి కావాలి. అయితే అందుకు భిన్నంగా కరెంటు వాళ్లమని చెప్పుకుని షాపుల వద్దకు వెళుతున్నారు. మీటరు మారుస్తున్నామని చెప్పి ప్రస్తుతం ఉన్న మీటరును తొలగించి దాని స్థానంలో స్మార్ట్ మీటరు బిగించి వెళ్ళిపోతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించినవారు అదానీ మనుషులని, ఆ స్మార్ట్ మీటర్లు అదానీ కంపెనీకి చెందినవన్న విషయాలు వారికి తెలియదు. ఇది విద్యుత్ వినియోగదారులను మోసగించటమే.

స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందినవేనని భ్రమింపచేయటం కోసం మీటరు పైన రక్షణగా బిగించే ప్లాస్టిక్ షీల్డ్ మీద తమ పంపిణీ సంస్థ పేరు ముద్రించుకుంటున్నారు. ఉదాహరణకు ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ అని, ఎస్.పి.డి.సి.ఎల్ పరిధిలో బిగించే స్మార్ట్ మీటర్ల షీల్డ్ పైన ప్రాపర్టీ ఆఫ్ ఎస్.పి.డి.సి.ఎల్ అని ముద్రిస్తున్నారు. నిజానికి ఈ స్మార్ట్ మీటర్లు విద్యుత్ పంపిణీ సంస్థకు చెందినవి కావు. అవి అదానీ కంపెనీవి. ఈ మీటర్లను విద్యుత్ పంపిణీ సంస్థలు కొనలేదు. డి.బి.ఎఫ్.ఒ.ఒ.టి పద్ధతి కింద అదానీకి అప్పజెప్పారు. ఈ పద్ధతి కింద వారే ఈ స్మార్ట్ మీటర్లకు డిజైన్ చేస్తారు. వారే తయారు చేస్తారు. వారే పెట్టుబడి పెడతారు. మీటర్లు వారి యాజమాన్యంలోనే ఉంటాయి. వారే వాటిని పని చేయిస్తారు. చివరలో వారు పంపిణీ సంస్థలకు బదిలీ చేస్తారు. దీనిని బట్టి ఈ మీటర్ల డిజైన్ మొదలు నిర్వహణ వరకు మొత్తం అదానీ కంపెనీయే చేస్తుందని స్పష్టం అవుతుంది. స్మార్ట్ మీటర్లను గురించి సమాచార హక్కు చట్టం కింద అడిగినపుడు విద్యుత్ పంపిణీ సంస్థలు కూడా తాము స్మార్ట్ మీటర్లను కొనలేదని ధృవీకరించాయి. అందువలన స్మార్ట్ మీటర్లు అనేవి విద్యుత్ పంపిణీ సంస్థల ఆస్తి కాదు. ఎవరు పెట్టుబడి పెట్టి తయారు చేసి నిర్వహిస్తారో వారి ఆస్తి. ఇప్పుడు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు అదానీ ఆస్తి. కనుక షీల్డ్ మీద తమ ఆస్తి అని ముద్రించటం వినియోగదారులను మభ్యపెట్టటం కోసమే.పని చేస్తున్న మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగిస్తున్నారు? ఇది ప్రతి వినియోగదారుడు వేసుకోవలసిన ప్రశ్న. భారత దేశంలో విద్యుత్ రంగంలో సంస్కరణల అనంతరం విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించారు. కాని విద్యుత్ పంపిణీలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించలేదు. మోడీ సర్కారు వచ్చిన తర్వాత విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా ప్రైవేటీకరించటానికి నిర్ణయించింది. దీనికి అనుగుణంగా "విద్యుత్ సవరణ చట్టం 2022" పేరుతో ఒక బిల్లును 2022 ఆగస్టు 8న పార్లమెంటులో ప్రవేశ పెట్టి అదే రోజున స్టాండింగ్ కమిటీకి పంపించారు. అప్పటి నుండి ఆ బిల్లు స్టాండింగ్ కమిటీ వద్దనే ఉన్నది.మొదటి సవరణ ప్రకారం ఒకే ప్రదేశంలో అనేకమంది పంపిణీదారులకు లైసెన్సులు ఇస్తారు. ఇప్పటివరకు మనకు విద్యుత్ పంపిణీ చేస్తున్న ఎ.పి.సి.పి.డి.సి.యల్, ఎ.పి.ఎస్.పి.డి.సి.యల్, ఎ.పి.ఇ.పి.డి.సియల్ పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు. ప్రైవేటు సంస్థలు లేవు. ఈ చట్ట సవరణ జరిగితే ఈ ప్రాంతాలలో ప్రభుత్వ సంస్థలతోబాటుగా ప్రైవేటు సంస్థలు కూడా



లైసెన్సులు పొంది విద్యుత్ పంపిణీ చేస్తాయి. మరో సవరణ ప్రకారం లైసెన్సు పొందిన వారందరూ లైన్లు వేయకుండా, ముందుగా ఎవరిలైన్లు ఉంటాయో వారు, తర్వాత లైసెన్సులు పొందిన వారిని కూడా ఆ లైన్లను వాడుకోనివ్వాలి. ఇక్కడ ముందుగా లైన్లు వేసుకున్నది ప్రభుత్వ రంగంలోని పంపిణీ సంస్థలు. ఇవి ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసినవి, ఇప్పుడు వీటిని లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా పంచి ఇవ్వాలి. దీనివలన ప్రైవేటు సంస్థలకు వేరే లైన్ల కోసం పెట్టుబడి పెట్టనవసరంలేదు. ముందుగా ఏ పంపిణీ సంస్థ అయితే విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో ఒప్పందం చేసుకుని ఉంటుందో ఆ ఒప్పందాలను తరువాత లైసెన్సులను పొందిన వారికి కూడా భాగం పంచి ఇవ్వాలన్నది ఇంకొక సవరణ. సహజంగానే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు ముందుగా ఒప్పందం చేసుకుని ఉంటాయి. వాటిని తరువాత లైసెన్సు పొందిన ప్రైవేటు సంస్థలకు కూడా ఇవ్వాలి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటం కోసమే "విద్యుత్ సవరణ చట్టం 2022" తీసుకొస్తున్నారని స్పష్టం అవుతున్నది. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ప్రాథమిక చర్యగా ఈ స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టారు.పీక్ సమయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఏ సమయానికి ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది రికార్డు చేసే సదుపాయం ఈ స్మార్ట్ మీటర్లలో ఉన్నది. ఇది ప్రజలకు భారం అవుతుంది. %-% పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లు చెల్లించడానికి, చెల్లించకపోతే పెనాల్టీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ఈ గడువు వరకు వినియోగదారునికి విద్యుత్ సరఫరా గ్యారెంటీ ఉంటుంది. ఇవి ప్రీ పెయిడ్ మీటర్లు. ప్రీ పెయిడ్ విధానంలో అది ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. %-% పరిశ్రమలు, వ్యాపార సంస్థలు లక్షలలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తుంటాయి. వాడుకున్న తరువాత చెల్లించే బిల్లు నిర్దిష్టంగా ఉంటుంది. అదే మొత్తాన్ని ముందుగా ఊహించి చెల్లించాలంటే పరిశ్రమలకు, వ్యాపార సంస్థలకు వర్కింగ్ కేపిటల్ పెరుగుతుంది. %-% వర్కింగ్ కేపిటల్ భారాన్ని విద్యుత్ జనరేషన్ కంపెనీలు, డిస్కంల మీద నుండి వినియోగదారుని మీదకు నెట్టివేయబోతున్నారు. దీనివలన కొన్ని పరిశ్రమలు మూతబడతాయి. ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుంది. -వాడుకున్న తరువాత పేపరు మీద బిల్లు ఇస్తే ఎంత వాడామో, ఏ రేటు చెల్లిస్తున్నామో నిర్దిష్టంగా ఉంది. ప్రీ పెయిడ్ అయితే యూనిట్‌కు ఎంత వసూలు చేస్తున్నారో వినియోగదారునికి తెలియదు. -స్మార్ట్ మీటరు ఖరీదును, దానికి అనుబంధంగా వాడే పరికరాల ఖర్చును వినియోగదారుడే భరించాలి. -సేవలు పొందిన తరువాత వినియోగదారుల నుండి చార్జీలు వసూలు చేసే విధానం నుండి, వినియోగదారుడు ముందుగానే చెల్లించి సేవలు పొందే విధానంలోనికి మార్పు చేసే ప్రక్రియే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన. ఈ విధానం వలన అల్పాదాయ వర్గాలకు చెందిన వినియోగదారులను విద్యుత్ సరఫరాకు దూరం చేసే పరిస్థితికి దారితీసే అవకాశం ఉంది. ఈ స్మార్ట్ మీటర్లు అన్ని విధాలా నష్టం.

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..

బుధవారం 30 ఏప్రిల్ 2025

# పోకిరిని ప్రేమించిన విద్యాబాలన్!



మ్మాయిలంతా పోకిరిలనే ప్రేమిస్తారని చాలా సినిమాల్లో డైలాగులున్నాయి. వార్తా పత్రికల్లోనూ..టీవీల్లోనూ ప్రేమ వైఫల్యమైన తర్వాత వేసే కథనాల్లోనూ ఇలాంటి పోకిరి కథలెన్నో తెరపైకి వచ్చిన సందర్భాలు కోకొల్లలు. తాజాగా బాలీవుడ్ నటి కూడా అలాంటి పోకిరినే తెలియక ప్రేమించిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంతవరకూ ఎక్కడా తన ప్రేమ కహానీలు పంచుకోని విద్యాబాలన్ తొలిసారి మనసులో మాటలు బయట పెట్టింది. టీనేజ్ లో ఏది ప్రేమనో.... ఏది అట్రాక్షనో తెలియక ప్రేమ అనుకుని ముందుకు వెళ్తుంటారు. కొంత కాలానాకి ఆసక్తి తగ్గిపోయి బ్రేకప్ చెప్పుకుంటారు. ఇలా నేను కూడా బురిడి కొట్టిన దాన్నే అంటూ తెలిపింది అమ్మడు. కాలేజీలో ఉన్నప్పుడు మొదటిసారి ఓ కుర్రాడికి మనసిచ్చిందిట. అయితే కొద్ది రోజులకే అతడు పోకిరి అని తెలియడంతో దూరమైందిట. మళ్లీ ఆ కుర్రాడు ప్రేమిలకు రోజున తారసపడ్డాడుట. విద్యాబాలన్ తారస పడిన ఆసందర్భంలో ఆ ప్రేమికుడు తన మాజీ ప్రేయసితో డేటింగ్ కి వెళ్తున్నానని చెప్పాడుట. అది విని విద్యాబాలన్ కి మైండ్ బ్లాక్ అయిందిట. మగాళ్లు ఇలా ఉంటారా? అని ఒక్కసారిగా ఆలోచన చేసిందిట. ఇలాంటి వాడిని ప్రేమించానా? అని ఎంతో బాధపడిందిట. అయితే ఆ లవ్ మరీ అంత సీరియస్ కాదంటోంది. గాఢంగా ప్రేమించింది మాత్రం సిద్దార్థ్ నే..అతన్నే పెళ్లి చేసుకుని సంతోషంగా ఉన్నట్లు తెలిపింది. మొత్తానికి విద్యాబాలన్ కెరీర్ లో కూడా ప్రేమ కహానీ లు ఉన్నాయని తొలిసారి ఓపెన్ అయింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే విద్యాబాలన్ కి సరైన సక్సస్ పడి చాలా కాలమవుతోంది. సినిమాలైతే చేస్తుంది గానీ అవి అంచనాలు అందుకోవడం లేదు. మూడేళ్లగా సక్సెస్ చూడని నాయిక. ప్రస్తుతం -డు ఔర్...డూ ప్యార్ అనే చిత్రంలో నటిస్తోంది. అలాగే భూల్ భులయ్య-3లో కూడా ఎంపికైంది. టాలీవుడ్ లో ఎన్టీఆర్ బయోపిక్ తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

కానీ ఆ సినిమా వైఫల్యమో? విద్యాబాలన్ వయసు కారణమో తెలియదు గానీ ఇక్కడ అవకాశాలు రాలేదు.

ఆమె కూడా అంత సీరియస్ గా ప్రయత్నించింది లేదు.

# ఆధునిక స్త్రీవాదం సమాజానికి హానికరం: నోరా ఫతేహి



బాహుబలి మనోహరిగా నోరా ఫతేహి సుపరిచితం. తనదైన అందం డ్యాన్సింగ్ స్కిల్స్ తో ప్రపంచాన్ని ఆకర్షించింది ఈ బయూటీ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి సంచలన వ్యాఖ్యలతో అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ లో పెళ్లిళ్లు అన్నీ కేవలం కమర్షియల్ బంధాలు మాత్రమేనని, పేరు గుర్తింపు కోసమే పరిశ్రమలో సెలబ్రిటీలు పెళ్లి చేసుకుంటారని కామెంట్ చేయడం సంచలనమైంది.నోరా ఫతేహి ఆడ- మగ బంధం బాలీవుడ్ లో చాలా భిన్నమైనదని వాదించింది. బాలీవుడ్ లో వివాహాల వెనుక ఉన్న ప్రేరణ ఏమిటన్నదానిపై నోరా చేసిన కామెంట్లు నిజంగా ఒక ప్రకంపనం. దీనిపై బాలీవుడ్ లో ఒక సెక్షన్ గుర్రుగా ఉందని సమాచారం. అయితే నోరా ఇదే ఇంటర్వ్యూలో స్త్రీవాదంపైనా తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసింది. దీనిపై ఫ్యాన్స్ లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు అభిమానులను నోరా ఆలోచన నిరాశకు గురి చేసింది. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం కోసం పోరాటం ఒక ముఖ్యమైన సమస్య అనేది నోరా అభిప్రాయం. నోరా వ్యాఖ్యలు స్త్రీవాదంపై అపార్థాన్ని కలిగించాయని కొందరు అభిప్రాయపడ్డారు. ఆధునిక స్త్రీవాదం సమాజానికి హానికరం అని తాను నమ్ముతున్నట్టు నోరా పేర్కొంది. స్త్రీవాదం మన సమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిందని నేను భావిస్తున్నాను అని అన్నారు. కుటుంబం మద్దతు లేకుండా మహిళలు పూర్తి స్వాతంత్ర్యం కోసం పోరాడాలనే ఆలోచనకు వ్యతిరేకంగా ఆమె వాదించారు. నిజానికి మహిళలు సహజ సంరక్షకులుగా ఉండాలని విశ్వసించారు. నోరా ఫతేహి మహిళా సాధికారత ప్రాముఖ్యతను గుర్తించినా కానీ, అది కొంత వరకు మాత్రమే కొనసాగాలని విశ్వసించింది. మగవారి వల్లనే స్త్రీలకు అర్థం ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పరిశ్రమలో లింగ వాదాన్ని కూడా నోరా ఫతేహి తనదైన శైలిలో ఖండించడం చర్చనీయాంశమైంది. స్త్రీ వాదం పెచ్చుమీరితే ప్రమాదాన్ని కూడా గుర్తించింది నోరా. పురుషులు కుటుంబ సంరక్షకునిగా బాధ్యతలను భుజానకెత్తుకుంటారు. కుటుంబ పోషణలో తమ పాత్రకు ప్రాధాన్యత ఇవ్వడానికి స్త్రీలకు స్వేచ్ఛ ఉంటుంది కానీ... సమతుల్యత అవసరమని అభిప్రాయపడింది. ఆర్థిక మద్దతు కోసం ఆడా మగా విధులునిర్వర్తిస్తే ఇరువురూ సమానంగా ఉండాలనుకుంటే, కుటుంబ అదనపు బాధ్యతలను ఎవరు తీసుకుంటారనే ప్రశ్న తలెత్తుతుందని కూడా నోరా అన్నారు. ఓవరాల్ గా స్త్రీ తన కేటాయింపులను గుర్తించి సమతుల్యతను పాటించాలని సూచించింది.

## క్లాస్..మాస్..విజయ్ ప్లాన్

# అదుర్స్..!



లైగర్ డిజాస్టర్ తో కొద్దిపాటి గ్యాప్ తోనే ఖుషి సెట్స్ మీదకు తీసుకెళ్లిన రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఆ సినిమా పూర్తి కావస్తున్నా తన నెక్ట్స్ సినిమా కన్ఫర్మ్ చేయలేదు. ఫైనల్ గా ఒకేసారి తన రెండు సినిమాల ఎనౌన్స్ మెంట్ ఓపెనింగ్ ముహూర్తాలు కూడా జరుపుకున్నాడు. ఖుషి ఆల్మోస్ట్ చివరి దశకు చేరుకోగా పరశురామ్ దర్శకత్వంలో ఒక సినిమా.. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నాడు విజయ్ దేవరకొండ. ఈ రెండు సినిమాలు కూడా రెండు పెద్ద బ్యానర్ లు.. టేస్ట్ ఉన్న నిర్మాతలు నిర్మిస్తున్నారు. పరశురాం సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. గౌతం తిన్ననూరి సినిమా సితార ఎంటర్టైన్మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు.పరశురాం తో ఆల్రెడీ గీతా గోవిందం సినిమా చేసిన విజయ్ ఆ హిట్ కాంబోని రిపీట్ చేస్తూ అదే ఫలితాన్ని కూడా రిపీట్ చేయాలని చూస్తున్నాడు. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు టైటిల్ గా ఫ్యామిలీ స్టార్ లేదా కుటుంబరావు అని పరిశీలనలో ఉన్నట్టు టాక్. సో పరశురాం సినిమాతో మరోసారి గీతా గోవిందం తరహా పాత్రలోనే విజయ్ కనిపిస్తాడని తెలుస్తుంది. పరశురాం సినిమాలో హీరోలంతా కూడా చాలా సెన్సిబుల్ గా ఉంటారు. హీరోయిన్ పాత్రలకు కూడా మంచి వెయిట్ ఉంటుంది. అందుకే మృణాల్ ఠాకూర్ ని కథానాయికగా ఎంపిక చేసుకున్నారు.గౌతం తిన్ననూరి తో కమర్షియల్ సినిమా చేస్తున్నాడు విజయ్. ఈ సినిమా ప్రీ లుక్ పోస్టర్ తోనే సూపర్ క్రేజ్ వచ్చేలా చేసుకున్నాడు. జెర్సీ సినిమాతో తెలుగులో హిట్ అందుకుని అదే సినిమా హిందీలో కూడా డైరెక్ట్ చేశాడు గౌతం. ఇప్పుడు విజయ్ తో కూడా ఒక స్పోర్ట్స్ డ్రామా సినిమానే చేస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీ లీలని ఫిక్స్ చేశారు. విజయ్ శ్రీ లీల కాంబో కూడా అదుర్స్ అనిపించేలా ఉండబోతుంది. గౌతం సినిమా మాస్ సినిమాగా ఉండబోతుందని అర్థమవుతుంది. సో పరశురాం తో క్లాస్.. గౌతం తో మాస్ ఇలా రెండు వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నాడు రౌడీ హీరో. వరుస ఫ్లాపులు వస్తున్నా తను మాత్రం ఎక్కడ తగ్గేదేలేదు అన్నట్టుగా ఉన్నాడు విజయ్ దేవరకొండ. అయితే ముందు రౌడీ హీరో అన్న ఇమేజ్ వచ్చినా విజయ్ సినిమాల ఎంపిక చూస్తుంటే విక్టరీ వెంకటేష్ తరహా కథలు చేస్తున్నాడని అనిపిస్తుంది. వెంకటేష్ లానే అటు క్లాస్ ఇటు మాస్ ఇద్దరిని అలరించేలా సినిమాలు చేశాడు. ఈ క్రమంలో తనని ఆడియన్స్ ఆదరిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలకే పరిమితం అయ్యాడు. వెంకటేష్ కి స్టార్ ఇమేజ్ తెచ్చిన సినిమాలు ఫ్యామిలీ ఎంటర్టైనర్సే.. అవే వెంకీ మామకి సూపర్ హిట్ ఇచ్చాయి. ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా అదే రూట్ లో క్లాస్ మాస్ అనే తేడా లేకుండా అందరిని అలరించాలని ఫిక్స్ అయ్యాడని తెలుస్తుంది.

## రాశిఖన్నా గ్లామర్ ట్రీట్..

# ఇలా ఊహించలేదు





టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్ లలో రాశిఖన్నా ఒకరు. ఊహలు గుసగుసలాడే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె చాలా కాలం టాలీవుడ్ ని ఏలింది. యంగ్ హీరోల అందరితో నటించి అలరించింది. ఆమె నటించిన చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. దీంతో ఆమె యూత్ లో మంచి క్రేజ్ కూడా ఉంది. ప్రస్తుతం బాలీవుడ్ లోనూ అదరగొడుతోంది.రాశిఖన్నా సోషల్ మీడియాల చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆమె షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. యువత ఆమె ఫోటోలను విపరీతంగా ఇష్టపడుతూ ఉంటారు. తాజాగా ఆమె బ్లాక్ డ్రెస్ లో షేర్ చేసిన ఫోటోలు టూమచ్ హాట్ గా ఉన్నాయి. ఐడబ్ల్యూఎమ్ బజ్ అనే అవార్డ్స్ వేడుకలో రాశి ఖన్నా మెరిసింది. ఆ ఫోటోలను ఆమె షేర్ చేసింది. ఆ డ్రెస్ లో ఆమె టైట్ ఫిట్ బ్లాక్ కలర్ డ్రెస్ ధరించింది. ముందర అందాలు స్పష్టంగా కనిపించేలా అలాగే థైస్ షో కూడా చేసింది. ఇప్పటి వరకు లేనంత హాట్ గా ఆమె కనిపించడం విశేషం. క్లీవేజ్ అందాలతో రాశి రెచ్చిపోయింది. ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోతున్నారు. హాట్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇంత హాట్ ఎప్పుడూ చూడలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు.

కాగా టాలీవుడ్ లో రాశి ఖన్నా చివరిగా థాంక్యూ మూవీలో నటించింది. నాగ చైతన్య జంటగా చేసిన ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు. డిజాస్టర్ గా మారింది. తర్వాత ఆమెకు మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు. కాగా షాహిద కపూర్ తో కలిసి ఆమె ఓ వెబ్ సిరీస్ లో నటించగా అది బాగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో తమిళ సినిమాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మూవీ క్లిక్ అయితే ఆమెకు మరిన్ని అవకశాలు వచ్చే అవకాశం ఉంటుంది.

# కవ్వించే చూపులతో రెచ్చగొడుతోంది



ఉప్పెన సినిమా తో చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాతో వంద కోట్ల క్లబ్ లో చోటు దక్కించుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత కూడా ఒకటి రెండు సినిమాలతో సక్సెస్ లను దక్కించుకుని లక్కీ బ్యూటీ అంటూ పేరు దక్కించుకుంది. కానీ ఆ తర్వాత నుంచి ఫ్లాప్స్ పరంపర మొదలు అయ్యింది.ఇటీవల విడుదల అయిన కస్టడీ సినిమా తో మరో పరాజయం ను కృతి తన ఖాతాలో వేసుకుంది. దాంతో ఈమె కు ఆఫర్లు తగ్గాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కెరీర్ ఆరంభం నుండి కూడా స్కిన్ షో కు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు మెల్ల మెల్లగా స్కిన్ షో కి రెడీ అవుతున్నట్లుగా తెలుస్తోంది.స్కిన్ షో చేయడం ద్వారా మాత్రమే ఇండస్ట్రీ లో ఉండగలం అనుకుందో ఏమో కానీ ఇటీవల వరుసగా హాట్ ఫోటోలు షేర్ చేస్తూ వచ్చింది. తాజాగా ఈ ఫోటోలను షేర్ చేసిన కృతి శెట్టి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆఫర్లు వచ్చే అవకాశం ఉందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కవ్వించే విధంగా చూస్తూ తన చూపులతో రెచ్చగొడుతోంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న ముద్దుగుమ్మ కు ముందు ముందు కచ్చితంగా వరుసగా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. స్కిన్ షో చేస్తూ ఇండస్ట్రీ లో కొనసాగితే కమర్షియల్ హీరోయిన్ గా మంచి గుర్తింపు దక్కే అవకాశాలు ఉన్నాయి.